నానక్ పహిల్వాన్ సర్కస్‌లోంచీ మళ్ళీ కటకటాల్లోకి వెళుతున్న ఎలుగుబంటిలా కదిలాడు.

పనిముగించి, అరవిందు జాగ్రత్తగా నెక్లెస్‌ని కేస్‌లో పెట్టేసాడు. మూత మూసేసాడు. వజ్రాల్ని మొదట జేబురుమాల్తో శుభ్రంగా తుడిచి, వేలిముద్రలు ప్రింట్ చేస్తున్నంతసేపూ జూబారి విగ్రహంలా నిలబడ్డాడు. రివాల్వర్ని ధరించిన నానక్ పహిల్వాన్ ఊపిరి పీల్చుకోడం మానేసాడు.

"థట్సాల్! ఇంక దాచిపెట్టండి!" అరవింద్ నవ్వుతూ అన్నాడు. దెబ్బతిన్నట్టున్న మొహాన్ని జూబారి శిష్యుడి వైపు తిప్పాడు. నానక్ పహిల్వాన్ మొహంమీద, అతని యజమాని లోపల రగుల్తున్న కోపం ప్రతిబింబిస్తోంది.

"మిస్టర్ అరవింద్ ...మీ జాగ్రత్తని నేను మెచ్చుకుంటాను. అయినా, మీరు నన్ను, వరల్డ్ ఫేమస్ జూబారీన్ని అవమానించారు...."

అరవింద్ చిన్నగా నవ్వాడు. "మీరు నా దగ్గర అడ్వాన్స్ వసూలు చేశారు. తద్వారా మీరు నన్ను అవమానించారా?"

"అడ్వాన్స్ తీసుకోడం అవమానించడం కాదు!" జూబారి చురుగ్గా అన్నాడు.

"కరెక్ట్! మీలాగే నేను గ్యారంటీకోసం, అడ్వాన్స్ ఇచ్చి రిజర్వ్ చేసుకున్న నగని గుర్తుంచుకోడానికి కొన్ని గుర్తులు పెట్టాను. అదికూడా అవమానించడం కాదు.."

"ఏమైనా " జూబారి అడ్డుతగిలాడు.

"నన్నూ, నా మాటనూ నమ్మలేక మీరు అడ్వాన్స్ వసూలు చేసారు, మిమ్మల్నీ, మీ మాటనూ నమ్మలేక

చేసి, అప్పుడప్పుడూ తవ్విచూసుకుంటూ గడిపేస్తాడు! శివరాం నవ్వుకుంటూ మరో సిగిరెట్ వెలిగించాడు. "వాసీ, ఇంద్రుడు తన వజ్రాయుధంతో పర్వతాల రెక్కలు కత్తిరించాట్ట. అలాగే ఆ వజ్రాయుధంతో నేను జూబారీనీ, రాణానీ కూల్చేశాను! వాళ్ళు పైకి లేవరు!"

"డార్లింగ్..నా మనసంతా ఆ నెక్లెసుమీదే వుంది!" లత ఆశగా అంది.

శివరాం ఆమెని తదేకంగా చూశాడు. "వాసీ, ఆ నెక్లెస్ని ఎవరు ధరించినా, అది వాళ్ళకి ఉరితాడు అవుతుంది! దాన్ని మరిచిపో. నీ దగ్గర ఇరవై లక్షలున్నాయి. ఏడు వారాల నగలు ఏడుసెట్లుగా చేయించుకో!"

లత ఉద్రేకంతో పైకి లేచింది. వీపుని అతనివైపు తిప్పి, అతని ఛాతీమీద తల ఆన్చి, రెప్పలు బాగా పైకెత్తి అతని కళ్ళల్లోకి చూసింది. ఆమె చేతులు నెక్లెస్లా అతని మెడచుట్టూ అల్లుకున్నాయి.

"డార్లింగ్........మరీ పెద్ద మొత్తం.........భయంలేదంటావా?" లత మళ్ళీ అనుమానిస్తూ, అంది.

శివరాం చేతులు ఆమె సన్నటి నడుముని వడ్డాణంలా చుట్టుకున్నాయి. నెక్లెస్ మధ్యలోని పతకంలా మెరుస్తున్న ఆమె మొహాన్ని అతను నవ్వుతూ చూశాడు.

"వాసీ, ఈ అడ్వెంచర్ని రహస్యంగా ఉంచుకోవాల్సిన అవసరంలేదు. అలా ఉంచుకోకూడదు కూడా! కుబేర్ దాస్ జూబారీకి అయిదు లక్షల చిన్న టోపీ, రాణా రాజసింహాకు పదిహేను లక్షల పెద్ద టోపీ వేసినట్టు

